Student Workshop on

# "Gandhian Values for the Youth Development"

Organized by

## National Service Scheme

**30th November, 2018**




Inviting the Guests by Sri V. Seshagiri Rao,
NSS Programme Officer



Dr. V. Narayana Rao, Principal addressing the students



Students listening




Speech by Dr. C. M. Vinay Kumar, Co-Ordinator, NSS Cell, Krishna University




Sri GVVSN. Prasad, National Secretary Gandhi Darsan about Gandhian values



Felicitation to Sri GVVDV. Prasad



Felicitation to Dr. C. M. Vinay Kumar




Vote of thanks by Sri J. Panduranga Rao, NSS Programme Officer

# PAPER CLIPPINGS

## యువత అభ్యున్నతికి గాంధీజీ బోధనలు అవసరం



సదస్సులో మాట్లాడుతున్న జీవీవీఎస్‌డీఎస్ ప్రసాద్

పాతబస్తీ, డిసెంబర్ 3: సమకాలీన వ్యవస్థలో యువత అభ్యున్నతికి మహాత్మా గాంధీ బోధనలు చాలా అవసరమని గాంధీ దర్శన్ సంస్థ జాతీయ కార్యదర్శి జీవీవీఎస్‌డీఎస్ ప్రసాద్ అన్నారు. కాకరపర్తి భవనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 'యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు అవసరం' అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ సెల్, ఏపీ సర్వోదయ మండలి సహకారంతో జరిగిన ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన గాంధేయవాధి జీవీవీఎస్‌డీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించారంటే అంతర్జాతీయ సమాజాన్ని ఎంతగా ఆకట్టుకున్నారో అవగతమవుతుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య సీఎం వినయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి యువత గాంధీజీని స్ఫూర్తిగా తీసుకుని తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువత ఉన్న దేశం మనదేనన్నారు. భారతీయ యువత ప్రపంచానికి ఆదర్శంగా నిలవవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు వంకదార హేమచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్ ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ వర్క్‌షాప్ అవశ్యకతను వివరించారు.

ANDHRABHOOMI



మాట్లాడుతున్న ప్రసాద్

## యువత అభ్యున్నతికి గాంధీజీ బోధనలు అవసరం

▸▸ గాంధీ ధర్మన్ సంస్థ జాతీయ కార్యదర్శి ప్రసాద్

**వన్‌టౌన్, డిసెంబరు 3 :** సమకాలీన వ్యవస్థలో యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు చాలా అవసరమని గాంధీ ధర్మన్ సంస్థ జాతీయ కార్యదర్శి జీవీవీ ఎస్‌డీఎస్ ప్రసాద్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 'యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు అవసరం' అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, ఏపీ సర్వోదయ మండల సహకారంతో జరిగిన ఈ వర్క్‌షాపునకు ముఖ్య అతిథిగా హాజరైన గాంధేయవాది జీవీవీ ఎస్‌డీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. మహాత్మాగాంధీ సత్యం, అహింస అనే సిద్ధాంతాలతో సవమాజాన్ని శాంతియుత జీవనం వైపు పయనింపజేశారన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ ఆచార్య సిఎం వినయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి యువత గాంధీజీని స్ఫూర్తిగా తీసుకొని తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు వంకదార హేమచంద్రరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 04 December 2018
https://epaper.andhrajyothy.com/c/34577043

## మహాత్ముని బోధనలు సదా ఆచరణీయం



మాట్లాడుతున్న ప్రసాద్

**వన్‌టౌన్, డిసెంబర్ 3 (ప్రభన్యూస్):** ప్రస్తుత సమాజంలో యువత మహాత్ముని బోధనలు, సిద్ధాంతాలు అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గాంధీ దర్శన్ సంస్థ జాతీయ కార్యదర్శి జీవివిఎన్‌డిఎన్. ప్రసాద్ చెప్పారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాలలో యువత అభ్యున్నతికి మహాత్మ గాంధీ బోధనలు అవసరం అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయం ఎస్ఎస్ఎస్ విభాగం, ఎపీ సర్వోదయ మండలి సహకారంతో జరిగిన ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన గాంధేయవాధి ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మహాత్ముని 150వ జయంతి వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందన్నారు. మరో ముఖ్యఅతిథి కృష్ణా విశ్వవిద్యాలయం ఎస్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ ఆచార్య సిఎం వినయ్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు వంకదార హేమచంద్రరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారి జే. పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Tue, 04 December 2018
epaper.prabhanews.com/c/34568190

## గాంధీ బోధనలు అనుసరణీయం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ప్రస్తుత వ్యవస్థలో యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు చాలా అవసరమని గాంధీ దర్శన్ సంస్థ జాతీయ కార్యదర్శి జీవీవీఎస్‌డీఎస్ ప్రసాద్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్), కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ సర్వోదయ మండలి సహకారంతో 'యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు అవసరం' అనే అంశంపై సోమవారం కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నాయని అన్నారు. యావత్ ప్రపంచానికి మార్గదర్శనం చేసిన ఏకైక వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సత్యం, అహింస అనే సిద్ధాంతాలతో సమాజాన్ని శాంతియుత మార్గం వైపు పయనించేలా చేశారని చెప్పారు. ఆయన జయంతి రోజును ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించారంటే అంతర్జాతీయ సమాజాన్ని ఆయన ఎంతగా ఆకట్టుకున్నారో అవగతమవుతోందని అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ ఆచార్య సీఎం వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. నేటి యువత గాంధీ బోధనలను స్ఫూర్తిగా తీసుకొని తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు వంకదార హేమచంద్రరావు, ప్రిన్సిపల్ వి.నారాయణరావు, వరప్రసాద్, పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్

EENADU

# యువత అభ్యున్నతికి గాంధీజీ బోధనలు దోహదం

## - గాంధీ దర్శన్ సంస్థ జాతీయ కార్యదర్శి ప్రసాద్

**ప్రజాశక్తి - భవానీపురం**

సమకాలీన వ్యవస్థలో యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు చాలా అవసరమని గాంధీ దర్శన్ సంస్థ జాతీయ కార్యదర్శి జి.వి.వి.ఎస్.డి.ఎస్. ప్రసాద్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 'యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు అవసరం' అనే అంశంపై వర్క్‌షాప్‌ను సోమవారం నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. సెల్, ఏ.పీ. సర్వోదయ మండలి సహకారంతో ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన గాంధేయవాది జి.వి.వి.ఎన్.డి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ 150వ జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాపితంగా కొనసాగుతున్నాయన్నారు. యావత్ ఆధునిక ప్రపంచానికి మార్గదర్శకం చేసిన ఏకైక మహాత్ముడు గాంధీజీ మాత్రమేనన్నారు. ఎంతోమంది మహనీయులు ఆయా ప్రజా సమూహాలను ప్రభావితం చేసినా, అది కొందరికే, కొంత




మాట్లాడుతున్న గాంధీ దర్శన్ సంస్థ జాతీయ కార్యదర్శి జి.వి.వి.ఎన్.డి.ఎస్. ప్రసాద్

భూభాగానికి మాత్రమే పరిమితమయ్యారన్నారు. కానీ మహాత్మాగాంధీ బోధనలు యావత్ ప్రపంచ మానవాళిని ఆకట్టుకోవటమే గాకుండా అనుసరించేందుకు కూడా అండగా ఉన్నాయన్నారు. సత్యం, అహింస అనే సిద్ధాంతాలతో సమాజాన్ని శాంతియువ జీవనం వైపు పయనింపజేశారన్నారు. మరో అతిథిగా హాజరైన కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. సెల్ కో-ఆర్డినేటర్ ఆచార్య సి.ఎం. వినయ్‌కుమార్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఐదు దశాబ్దాల క్రితం కేంద్ర ప్రభుత్వం జాతీయ సేవా పథకం విభాగాన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రారంభించటం జరిగిందన్నారు. జాతీయ సేవా పథకం విభాగాలు ప్రారంభమై ఈ సంవత్సరం 50 ఏళ్లు పూర్తిచేసుకోవటం జరిగిందన్నారు. ఆ క్రమంలో గాంధీజీ ఆలోచనా విధానాలే స్ఫూర్తిగా ఏర్పాటైన జాతీయ సేవా పథకం విభాగాలు ద్వారా ఆయన సిద్ధాంతాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు వంకదార హేమచంద్రరావు, కళాశాల ప్రిన్సిపాల్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్, ఎన్.ఎస్.ఎస్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ వర్క్‌షాప్ ఆవశ్యకతను వివరించారు. మరో ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. పాండురంగారావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

Tue, 04 December 2018
epaper.prajasakti.com/c/34568601

## గాంధీజీ ఆలోచనలు అనుసరణీయం




**వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ):** మహాత్మా గాంధీ ఆలోచనలు అనుసరణీయమని గాంధీ దర్శన్(ఢిల్లీ) సంస్థ జాతీయ కార్యదర్శి జీవీవీఎస్‌డీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 'యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధ నలు అవసరం' అంశంపై వర్క్‌షాప్ సోమ వారం నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యా లయం ఎన్ఎస్ఎస్ యూనిట్, ఏపీ సర్వో దయ మండలి సహకారంతో వర్క్‌షాప్ నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాపితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సత్యం, అహింస అనే సిద్ధాంతాలతో సమాజాన్ని శాంతియుత జీవనం వైపు పయనింపజేశారని కొనియా డారు. ఆయన జయంతిని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించారంటే అంతర్జాతీయ సమాజాన్ని ఎంతగా ఆకట్టుకున్నారో అర్థం చేసుకోవచ్చునన్నారు. కృష్ణా విశ్వవిద్యా లయం ఎన్ఎస్ఎస్ సెల్ కో ఆర్డినేటర్ ఆచార్య సీఎం వినయ్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం విభాగాలు ప్రారంభమై ఈ సంవత్సరం 50 సంవత్సరాలు పూర్తి చేసు కోవటం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షుడు వంకదార హేమ చంద్రరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయ ణరావు, వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, ఎన్ ఎస్ఎస్ ఆఫీసర్లు వి.ఎస్.రావు, జే పాండురం గారావు పాల్గొన్నారు.

Tue, 04 December 2018
https://epaper.sakshi.com/c/3457073

# యువతకు గాంధీ బోధనలు అవసరం

**విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) :** సమకాలీన వ్యవస్థలో యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు చాలా అవసరమని గాంధీ దర్శన్ సంస్థ జాతీయ కార్యదర్శి జీవీవీఎస్‌డీఎస్ ప్రసాద్ అన్నారు. సోమవారం కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో 'యువత అభ్యున్నతికి మహాత్మాగాంధీ బోధనలు అవసరం' అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాపితంగా కొనసాగుతున్నాయన్నారు. యావత్ ఆధునిక ప్రపంచానికి మార్గదర్శకం చేసిన ఏకైక మహాత్ముడు గాంధీజీ మాత్రమేనన్నారు. మహాత్మగాంధీ బోధనలు యావత్ ప్రపంచ మానవాళిని ఆకట్టుకోవటమే కాకుండా అనుసరించేందుకు కూడా అండగా ఉన్నాయన్నారు. సత్యం, అహింస, తప్పకుండా ఆచరించిన మహాత్ముని జీవితం సమకాలీన సమాజానికి చాలా అవసరమన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించారంటే




వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ప్రసాద్

అంతర్జాతీయ సమాజాన్ని ఎంతగా ఆకట్టుకున్నారో అవగతమవుతుందన్నారు. మరో ముఖ్యఅతిథి కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎన్ఎస్ సెల్ కోఆర్డినేటర్ సీఎం వినయ్‌కుమార్, కళాశాల అధ్యక్షుడు వంకదార హేమచంద్రరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్, జే పాండురంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

VISALANDHRA

Student Seminar on

# "Gandhian Values for the Youth Development"

Organized by

## National Service Scheme

## 30th November, 2018

## REPORT

A seminar on "Gandhian Values for the Youth Development "was conducted in our college on 30th November, 2018 in association with the Gandhi Darsan, New Delhi and NSS Cell Krishna University. Sri GVVDV Prasad, National Secretary Gandhi Darsan was the Chief Guest. The success of this programme is attributed to the enthusiastic participation of the students, the faculty and the staff and inspiring patronage of the administration, led by the Dr. V. Narayana Rao, Principal of KBN College. Dr. C.M. Vinay Kumar, Co-Ordinator, NSS Cell, Krishna University attended the program.